17వ సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,20 ఫిబ్రవరి 2024

నేడు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన

నరసాపురం, మేజర్ న్యూస్ :కేంద్ర ఆర్థిక కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళ వారం జిల్లాకు రానున్నట్లు జిల్లా సమా చార శాఖఒక ప్రకటనలో తెలిపింది. 20వ తేదీ మంగళవారం ఉదయం 9.30 గంటలకు విజయవాడ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు పెనుగొండ చేరుకుంటారు. మ.12.00 గంటల నుండి 12:45 గం.ల వరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 2.00గం.ల నుండి మ.3.00 గం.ల వరకు నరసాపురం మున్సిపల్ అతిథి గృహం నందు బస చేస్తారు. మ. 3.00 గం.ల నుండి 3.45 గం.ల వరకు పీఎం లంకలోని డిజిటల్ కమ్యూనిటీ సెంటర్‌ను సందర్శిస్తారు. అనంతరం సా.4.00గం.లకు పీఎం లంక నుండి బయలుదేరి విజయవాడ వెళ్తారని సమాచార శాఖ ఆ ప్రకటనలో తెలిపింది.

జన సైనికుడికి రూ.55వేలు ఆర్థిక సహాయం అందజేసిన 'బొలిశెట్టి'

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: తాడేపల్లి గూడెంలో నివసిస్తున్న జనసైనికుడు చంద్ర శేఖర్‌కి ప్రమాదవశాస్తూ కాలు బలమైన గాయం కావడంతో విషయం తెలుసుకున్న బొలిశెట్టి శ్రీనివాస్ మరియు జనసేన నాయకులు వీరమహిళలు ఆపరేషన్ నిమిత్తం యాభై ఐదు వేల రూపాయలు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు అంద జేశారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అంటే కుల మత భేదాలు లేకుండా ఉండే పార్టీ అని మా జనసేన కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఏప్రమాదం జరిగినామేమందరం ముందు ఉంటామని, చంద్రశేఖర్‌కి ఆరోగ్యరీత్యఅవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

సైకిల్‌ను జనం ఎప్పుడో మూలన పడేసారు

- జగన్‌ను చర్చకు రమ్మనే స్థాయి చంద్రబాబుకు లేదు - డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: సైకిల్ ను జనం ఎప్పుడో మూలన పడేసారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. జగన్ ను చర్చకు రావాలంటూ సవాల్ చేసేస్థాయి చంద్రబాబుకు లేదని కొట్టి పారేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నందమూరులో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సభలకు డబ్బులు ఇచ్చినా జనం రాక మతిభ్రమించి అసహనంతో ఏదేదో మాట్లాడుతున్నాడని విమర్శించారు. కనీసం తన పరిపాలన చూసి ఓటు వేయమని అడిగే ధైర్యం అయినా ఉందా అన్నారు. అటువంటి చంద్రబాబుతో చర్చకు జగన్ వరకు అవసరం లేదని, తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అసలు జగన్ తో చర్చించేందుకు చంద్రబాబుకు ఎటువంటి అర్హత లేదన్నారు. చంద్రబాబు చాప్టర్ 2019 లోనే ప్రజలు క్లోజ్ చేశారని, ఇంకా మిగిలిన కొన ఊపిరిని కూడా ప్రజలు 2024 ఎన్నికల్లో పూర్తిగా క్లోజ్ చేయడం ఖాయమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు.

వైసీపీలోకి ముద్దరబోయిన?

ఏలూరు,సూర్యబ్యూరో నూజివీడు: నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వర రావు పార్టీ మారుతున్నట్టు సమాచారం. నూజివీడుటిడిపి సీటు వైసీపీ ఎమ్మెల్యే పార్థసారథికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కేటాయించడంతో కార్యకర్తల, ఆయన అభిమానుల సూచనలు మేరకు తాడేపల్లిలోనిముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లినట్టుసమాచారం.అంతకు ముందు ముద్దర బోయిన వైయస్సార్సీపి రీజినల్ కోఆర్డినేటర్ మిథునరెడ్డితో కలిశారు. ఇంకా పూర్తి వివరాలు అందవలసి ఉంది.

పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు

- విద్యా శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లాలో మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎటువంటి పొరబాట్లు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 139 పరీక్షా కేంద్రాలను ముందుగానే తనిఖీ చేయాలని సూచిస్తూ ,ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకుని సిద్ధంగా ఉంచాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం ఎస్ఎస్సి మార్చి 2024 పరీక్షలకు సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32వేల 355 మంది హాజరుకానున్నారని, వీరిలో 16వేల760 మంది బాలురు, 15వేల 595 మంది బాలికలు ఉన్నారని వీరిలో రెగ్యులర్ విద్యార్థినీ విద్యార్థులు 24వేల 125 కాగా ప్రైవేట్ విద్యార్థిని,విద్యార్థులు 8వేల230 మొత్తం సంఖ్య 32వేల 355 మంది హాజరు కానున్నారన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులను ఉదయం 8.45 నుంచి 9.30 కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు. సమావేశంలో ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె ఖాజావలి, అడిషనల్ ఎస్పీ జి.స్వరూప రాణి సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

క్షీరా రామలింగేశ్వరుని దర్శించుకున్న పట్టణ సీఐ

పాలకొల్లు,మేజర్‌న్యూస్: సోమవారం పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రా మలింగేశ్వర స్వామినిపట్టణసీఐ మంగాదేవి స్వామివారిని దర్శించుకున్నారు, ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రంతో ప్రత్యేక అభిషేకాలు చేశారు, స్వామివారి చిత్రపటాన్ని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావువారిసిబ్బంది సమర్పించారు,ఈకార్యక్రమంలో ఏఎస్ఐ ఏసుబాబు, సిబ్బంది గాంధీ, ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు కాంద్రేగుల రాజేశ్వరి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వి అజిత

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం పట్టణ మరియు గ్రామీణ పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ వి. అజిత. సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లలో పలు రికార్డులను తనిఖీ చేసి రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మక గ్రామాలను అక్కడ పరిస్థితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని నేరాలు, జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలు, నేరాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి వాటి వివ రాలు తెలుసుకున్నారు. వీరితోపాటు డీఎస్పీ మూర్తి పట్టణ మరియు గ్రామీణ సిఐలు రమేషు సుబ్రహ్మణ్యం పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు. స్పందన కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదుల వివరాలు పరిశీలించారు 16 సివిల్ కేసులకు సంబంధించిన ఫిర్యాదులు రావడంతోవాటిఅన్నివిధాలసహకరిస్తానని తెలియజేశారు.

ధన్యజీవి పరకాలకాళికాంబ సంస్మరణ సభలో వక్తలు

నర్సాపురం,మేజర్ న్యూస్: అవినీతికి తావు లేకుండా, కలుషితం లేని రాజకీయాలు చేసి ఎమ్మెల్యేగా పనిచేసిన పరకాల కాళికాంబ ధన్యజీవి అని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల కాళికాంబ హైదరాబాదులో మృతి చెందారు. సోమవారం స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఐ సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు లు మాట్లాడుతూ పరకాల కుటుంబం విలువలతో కూడిన రాజకీయం చేయటం వల్ల వారి కోడలు నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్నారు అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో క క్ష సాధింపులు పెరిగిపోయాయని, శేషావతారం మంత్రిగా పనిచేయగా, కాళికాంబ ఎమ్మెల్యేగా కొనసాగారని, వీర కుమారుడు పరకాల ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారుగా పనిచేసారని, శేషావతారం, కాళికాంబల కోడలు కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతూ ఉండటం వీరి కుటుంబానికి ఉన్న ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. ఈ కుటుంబానికి కమ్యూనిస్టు భావజాలా లు ఉండటంవల్ల అవినీతి లేని రాజకీయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న,స్వర్ణాంధ్ర విద్యాసంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, నర్సాపురం సహకార సంఘం అధ్యక్షులు షేక్ బుల్లి మస్తాన్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, దొండపాటి స్వాములు, కౌరు పెద్దరాజు, బాపు శ్రీ

భీమడోలు జంక్షన్ రెస్టారెంట్లో విజిలెన్స్ దాడులు

భీమడోలు,మేజర్‌న్యూస్ : భీమడోలు జంక్షన్‌లోని ఫలహార శాలలు, రెస్టారెంట్లో గృహ వినియోగానికి ప్రత్యేకించిన సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడే విషయాన్ని గుర్తించేందుకు పౌరసరఫరాల శాఖ సోమవారం దాడులను నిర్వహించారు. భీమడోలు పౌర. సరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ఎ.మాధవరావు, విజిలెన్స్ ఎస్ఐ రంజిత్ కుమార్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో నాలుగు వంట గ్యాస్ సిలిండర్ల అక్రమ వాడకాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా రూ.9,588 విలువ గల నాలుగు సిలిండర్లను స్వాధీన పరుచుకున్నారు. వాటిని వాడుతున్న రెస్టారెంట్స్ యజమాని ఈశ్వరరావుపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. దాడులలో వీరికి భీమడోలు గ్రామ రెవెన్యూ అధికారి సాల్మన్ రాజు సహకరించారు.

సీఎం జగన్‌ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం - ఎమ్మెల్యే నిమ్మల

8వ రోజు పాలకొల్లు పట్టణ 3,4,5,6, వార్డుల్లో ఇంటింటి పాదయాత్ర

పాలకొల్లు, మేజర్ న్యూస్:రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గద్దె దించడానికి, అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక 3,4,5,6, వార్డుల్లో సోమవారం మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్ర లో ఆయన మాట్లాడారు. జగన్ సిద్ధమని చెబుతున్నారని, ఆయన పాలనలో దగా పడిన మోసపోయిన ప్రజలు ఇంటికి సాగనంపడానికి సిద్ధంగానే ఉన్నారన్నారు. పాదయాత్రలో ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు ముఖ్యంగా మహిళలు స్వాగతం పలికి హారతులు ఇస్తున్నారని, టిడిపి జనసేన కూటమి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. అనాడు టిడిపి హయాంలో 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను జగన్ ఐదేళ్లలో అప్పగించలేదని తీవ్ర వ్యతిరేకత తో ఉన్నారు. ఎన్నికల్లో ఉచితమని చెప్పిన జగన్ గృహాలు బ్యాంకులో తాకట్టు పెట్టి ఒక్కొక్క లబ్ధిదారులపై 10 లక్షలు అప్పు భారం మోపాడు అన్నారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణం మొత్తం సొమ్మును తన ఖాతాలోకి మళ్లించుకున్నాడని విమర్శించారు. పేదలకు ఇంటి స్థలం పేరుతో 20 కిలోమీటర్ల దూరంలో గల కాజా గొప్పు లో పనికిరాని సెంటు ముంపు పట్టాను ఇచ్చి దగా చేసిందన్నారు. మరో రెండు నెలల్లో మంచి రోజులు రాబోతున్నాయని, టిడిపి, జనసేన కూటమి అధికారంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి జరుగుతాయని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవకునిగా పనిచేసే మీ ఎమ్మెల్యే రామానాయుడు ను ఆశీర్వదించి గెలిపించాలనికోరారు. ముందుగా నాలుగో వార్డు ధనాని శ్రీరామమూర్తి నివాసం నుండి ఇంటింటి యాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే రామానాయుడు తో పాటు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ టిడిపి జనసేన కూటమికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన నాయకులు 4 వార్డు ఇంఛార్జి ధనాని శ్రీరామమూర్తి, జుత్తిగ వెంకటేశ్వరరావు,దేవగనుగుల వరలక్ష్మి, పెండ్యాలభవాని,3 వార్డ్ మాజీ కౌన్సిలర్‌బేరంశ్రీరామచంద్రమూర్తి,క్రొవ్విడి రామలింగేశ్వరరావు, రాజా దుర్గాప్రసాద్, మండల బాబి,5 వార్డు మాజీ కౌన్సిలర్ షిడగం సత్య శ్రీనివాస్, శిడగం విజయ, నడిపల్లి ఆంజనేయులు,టెలనాకుల కోటేశ్వరరావు,6 వార్డు జగ్రోతు రాంబాబు,కొల్లు కళ్యాణ్ చక్రవర్తి,దేవత రామారావు,టిడిపి రాష్ట్రకార్యదర్శిపెచ్చేట్టీ బాబు, కర్నేన గౌరునాయుడు, మండాది అవినాష్,కొల్లు పవన్,వల్లభు శ్రీనివాస్,బాబు,,,ధనాన్ని సూర్య ప్రకాష్,జనసెననాయకులు బోనంనర్సయ్య, సిద్దిరెడ్డి అప్పారావు,సిడగం సూరి,పినిశెట్టి శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

42 మంది గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు అస్వస్థత

వాంతులు విరోచనాలతో ఆసుపత్రి పాలు

ఇద్దరు విద్యార్థులు జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి తరలింపు

ప్రమాదం ఏమీ లేదని అధికారుల వెల్లడి

జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్: రాత్రి భోజనం చేసి పడుకున్న విద్యార్థులు వాంతులు విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన జీలుగుమిల్లి గిరిజన బాలుర వసతి గృహంలో సోమవారం చోటు చేసుకుంది. విద్యార్థులు అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక బాలుర వసతి గృహంలో ఆదివారం మధ్యాహ్నం చికెన్‌తో, సాయంత్రం క్యారెట్ సాంబార్‌తో విద్యార్థులంతా భోంచేసి పడుకున్నారు. అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం లేచేసరికి 42 మంది విద్యార్థులకు విరోచనాలు, వాంతులతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులను హాస్టల్ సిబ్బంది గుర్తించి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వైద్య అధికారి గాయత్రి తన సిబ్బందితో కలిసి వసతి గృహంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి మంది విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. వీరిలో ఇద్దరు విద్యార్థులు మిరియాల హరికృష్ణ ,గౌతమ్ పరిస్థితి చక్కపడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు డా.గాయత్రి తెలిపారు. అస్వస్థత విషయం తెలిసిన వెంటనే ఐటీడీఏ డిడి పి వి ఎస్ నాయుడు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో మేరీ కేథరిన్, జీలుగుమిల్లి సహాయ గిరిజన సంక్షేమ అధికారి కృష్ణమోహన్, తాసిల్దార్ వెంకటేశ్వర రావు, ఇంచార్జ్ ఎంపీడీవో మంగతాయారు, వైసిపి నాయకులు హాస్టల్ కు చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించారు. విద్యార్థు లంతా ఎటువంటి ప్రమాదం లేకుండా వైద్య చికిత్సతో కోలు కోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా సరైన చర్యలు చేపట్టాలని అధికారులు సూచించినట్లు పలువురు పేర్కొన్నారు.

21కి మారిన పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన

ప.గో.జిల్లా నేతలతో ఎన్నికల ప్రణాళికపై సమీక్ష

భీమవరం, మేజర్ న్యూస్ :జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ లోని 175 నియోజకవర్గాల పర్యటనలో భాగంగా ఈనెల 21న భీమవరంకు రానున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమల్ల చంద్రశేఖర్, ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు , బండి రమేష్ , మోక శ్రీనివాస్ భీమవరం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న భీమవరం రావాల్సి ఉండగా చివరి నిమిషంలో హెలికాప్టర్ ల్యాండింగ్ కు అనుమతులు లేకపోవడంతో ఈ పర్యటన వాయిదా పడిందని, సాంకేతిక కారణాలతో హెలికాప్టర్ ల్యాండింగ్ కు అనుమతులు ఇవ్వకపోవడంతో పవన్ పర్యటన వాయిదా పడిందని అన్నారు. ఈనెల 21 తేదీ భీమవరంలోని కాస్మోపాలిటన్ క్లబ్ సమీపంలో జనసేన హెలికాప్టర్ ల్యాండింగ్ కు అనుమతులు రాగా 21 ఉదయం 10 గంటలకు భీమవరంలో ల్యాండ్ అవుతారని, విశాఖపట్నం, రాజమండ్రిలో వివిధ కార్యక్రమాల రీత్యా పట్టణానికి 20 వ తేదీ చేరుకోవలసిన పవన్ కళ్యాణ్ పర్యటన ఒక్క రోజు వాయిదా పడిందని, ఈనెల 21న భీమవరం ముఖ్య నాయకులు, టిడిపి నాయకులతో మాటామంతీ జరుగుతాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేనాని పవన్ కళ్యాణ్ భీమవరం నుంచే పోటీ ఉంటుందని, ఇక్కడే నుంచే ఆయన పోటీ చేస్తారని, పవన్ నాన్ లోకల్ కాదని, లోకల్ నేనని అన్నారు. రానున్న ఎన్నికలను ఎదుర్కొనేందుకు జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులతో చర్చిస్తారని, టిడిపి ముఖ్య నేతలతో కూడా ఆయన ప్రత్యేకంగా సమావేశం కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేగేశ్న కనకరాజు సూరి తదితరులు పాల్గొన్నారు జనసేన పార్టీ నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి-సంక్షేమానికి జగన్ ప్రభుత్వం ప్రాధాన్యత

- పుట్రేపు రోడ్డు పనులు ప్రారంభించిన జడ్‌పిటిసి సూరిబాబు

టి.నరసాపురం,మేజర్‌న్యూస్ : మండలంలోని పుట్రేపు రోడ్డు పనులను పనులను జడ్పీటీసీసభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు(సూరిబాబు)సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.75 లక్షల వ్యయంతో 3.950 కి మీ పంచాయతీ రాజ్ నిధులతో రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు పుట్రేపు రోడ్డును నిర్లక్ష్యం చేస్తే వైసిపి ప్రభుత్వంలో రోడ్డు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపినట్లు ఆయన తెలిపారు. పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు పేదలకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు నార్లపాటి వెంకటేశ్వరరావు,అర్జా బాలయ్య, దేవరపల్లి ముత్తయ్య,కె.రమేష్ రాజు పాల్గొన్నారు.

ఫ్యాను రెక్కలు విరచాడానికి జనం సిద్ధం

టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి

భీమవరం,మేజర్‌న్యూస్:ఏపీ లో వైసీపీ ప్రభుత్వ ఆరాచక, విధ్వంస పాలనపై సీఎంతో చర్చకు తామంతా సిద్ధం మని పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షు రాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారా మలక్ష్మి తెలిపారు.వైసీపీ ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం మని సభలు పెడుతూ జగన్ చెబుతున్న అసత్యాల నిగ్గుతేల్చేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని రానున్న ఎన్నికలలో జనం ఫ్యాన్ రెక్కలు విరగగొట్ట డానికి సిద్ధంగా ఉన్నారన్నారు.బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలతో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కి ఇదే చివరి ఛాన్స్ అన్నారు.ఎవరి పాలన స్వర్ణయుగమో ఎవరి పాలన రాతియుగమో రాష్ట్ర ప్రజలకు తెలుసునని ఓటమిపై జగన్‌కు స్పష్టత రావడంతో మళ్లీ ప్రజలను ఏమార్చడానికి పరదాలు కాస్తా పక్కకు జరిపి ఎన్నికల ముందు రోడ్డెక్కాడని సీతారామలక్ష్మి దుయ్యబట్టారు.రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి మాట్లాడానికి అనర్హుడని సహజ వనరుల దోపిడీతో,స్కాం కోసమే స్కీం పెట్టిన విధానాలతో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్ పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు.రాష్ట్రంలో జగన్ పాలనలో ఏ మూలన చూసినా అభివృద్ధి లేదని ఏ ఊరుకెళ్లినా జగన్ 5 ఏళ్ల విధ్వంసం పాలనతో నష్టపోయిన ప్రజలు కనిపిస్తున్నారని సిద్ధం సభలు పెడుతూ జగన్ నోటి వెంట అశుద్ధ పలుకులను రాష్ట్ర ప్రజలు చీకొడుతున్నారని తెదేపా జనసేనల విజయం ఖాయం అవడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అక్రమ కేసు పెట్టడం ఖండించారు.

చెస్ పోటీల విజేతలకు జడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ అభినందనలు

ఏలూరు,మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ డౌన్ టోర్నీలో విజయం సాధించిన చిన్నారులను అభినందించిన జడ్‌పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ. ఇటీవల భీమవరంలో జరిగిన అంతర్జాతీయ చెన్ పోటీల్లో ఏలూరు అమలోద్భవి స్కూల్ చిన్నారులు జి.అనురూప్ మోష్ యు-టి విభాగంలో 2వ స్థానం సాధించి మొత్తం 54 బడుదుకులు, గుడి.

అభిషేక్ అగ్రహమ్ 4-10 విభాగంలో 4వ స్థానం సాంధించి ఇప్పటి వరకు 80 బహుమతులు సాంధిచాడు. బిళ్ళ వియన్ రాజ్ జిల్లా, నగర శాలలో 10 జమునతులు సంధించాడు. చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అభినందించి సహాయ, సత్కరాలు అందిస్తామని తెలిపారు. చిన్నారులకు నగదు ప్రోత్సహక బహుమ తులు అందించారు. ఈ కార్యక్రయంలో చెస్ అకాడమి డైరక్టర్ గంటి యొహనన్ పాల్గొన్నారు.

నేటినుండి నరసింహుడి కళ్యాణ మహోత్సవాలు

ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐఎస్ రాఘవాపురంలో సుందరగిరిపై స్వయం వ్యక్తిగా తెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు.

ది 20వ తేదీ నుండి ది 25వ తేదీ వరకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ వర్గాలు తెలిపాయి. ది 22వ తేదీ 11 గంటలకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం కొండ దిగువన లక్ష్మీనరసిం హుడి కళ్యాణ తంతును పండితులు వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించ వలసినదిగా ఆలయ వర్గాలు తెలిపాయి.

వికలాంగురాలికి ఆర్థిక సహాయం

ముదినేపల్లి , మేజర్ న్యూస్ : వికలాంగురాలికి ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముదినేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన గోన సరోజిని కుమార్తె మాధవి వికలాంగురాలి పింఛన్ కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి వచ్చింది.

తల్లి, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు మొవ్వ పణి సహాయంతో వచ్చింది. ఈమె పరిస్థితి దారుణంగా నడవలేని స్థితిలో నేలపై పాకుతూ వచ్చింది. మండల పరిషత్ కార్యాలయ ఎఒ రమణబాబు , సీనియర్ అసిస్టెంట్ ఎం నాగేశ్వరరావులు రూ 15 వందలు ఆర్థిక సహాయాన్ని అందించి పింఛన్ వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

పోలీసుల స్పందనకు 45 ఫిర్యాదులు

– తక్షణ పరిష్కారానికి ఎఎస్‌పి స్వరూప రాణి ఆదేశాలు

ఏలూరు,మేజర్‌న్యూస్ :ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ స్వరూప రాణి స్పందన కార్యక్రమం నిర్వహించారు. పెదపాడు మండలం నుండి ఒక మహిళ తను నడిచే వంతెనను ఇద్దరు వ్యక్తులు కూల్చి వేసినట్లు దానినీ అడిగినందుకు ఆమెపై దౌర్జన్యం చేసి కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవలసినదిగా కోరారు.

ఎపేరు గ్రామం నుండి ఒక మహిళ కలిసి తనకు 3 సంవత్సరాల క్రితం వివాహం అయినట్లు పాప ఉన్నట్లు భర్త చెడు వ్యసనాలు వేరే ఒక అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని,ఫిర్యాదుని విడాకులు ఇవ్వమని వేధిస్తున్నట్లు, దానిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది. దాసరిగూడెం నుండి ఒక వ్యక్తి తన స్నేహితుడు అతని అవసరాల నిమిత్తం స్నేహితుడి డాక్యుమెంట్లను బ్యాంక్ ఆఫ్ బరోడాలో తనఖా పెట్టి 39 లక్షల రూపాయలు తీసుకున్నట్లు దానికి ఫిర్యాది సంతకాలను ఉపయోగించుకొని ఇప్పుడు డబ్బులు కట్టకుండా ఉన్నదానిపై బ్యాంకు వారు విచారణ చేయగా సదరు డాక్యుమెంట్లు నకిలీదిగా నిర్ధారణ చేసి నట్లు దానిపై చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. ఏలూరు నుండి ఒక వ్యక్తి గతంలో తాను మిర్యాలగూడలో పనిచేస్తున్నప్పుడు ఒక వ్యక్తి పరిచయమైనట్లు గాజులను తక్కువ రేట్లకు ఇప్పిస్తానని చెప్పి 7 లక్షల రూపాయలు తీసుకుని గాజులు ఇప్పించకుండా మోసం చేసిన దానిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడు.

ఏలూరు నుండి ఒక వ్యక్తి వచ్చి తను కోర్టులో ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ పడిన సమయంలో అతను ఉద్యోగం కొరకు అప్లై చేసినట్లు తన బంధువుల ద్వారా ఒక వ్యక్తి పరిచయమై ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 4 లక్షల రూపాయలు తీసుకుని కోర్టులో ట్రైనింగ్ కూడా ఇచ్చి జిల్లా ఏలూరు కోర్టులో కూడా తిప్పినట్టు ఇంత వరకు ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిన దానిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన సుమారు 45 ఫిర్యాదులన్నింటిపై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతినపరిష్కరించాలనిసంబంధితపోలీసు అధికారుల తో ఫోన్‌లో మాటలాడి ఆదేశాలు ఇచ్చారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన సుమారు 45 ఫిర్యాదులన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

ఆర్.సి.ఎం పీఠాధిపతులు జయరావు పాలిమెరకు శుభాకాంక్షలు

ఏలూరు,మేజర్‌న్యూస్ :ఏలూరు ఆర్.సి.ఎం పీఠాధిపతులు మోస్ట్.రెవ డాక్టర్ జయరావు పాలిమెర గ్రేటర్ విశాఖ ఆర్.సి.ఎం అగ్రపీఠానికి అడ్మినిస్ట్రేటర్‌గా అదనపు బాధ్యతలు పొందుకోవడం దేవుని సంకల్పమని, ఆనందదాయకమని, అభినందనీయమని తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్,జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ పాలిమేర హరికృష్ణ అన్నారు. సోమవారం బిషప్ జయరావుని హరికృష్ణ ఎస్సీ,ఎస్టీ,జేఏసీ నాయకులు సోంగా మధు, పరిసిపోగు బాలరాజు కలిసి బిషప్ తండ్రిని,సత్కరించి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు దిక్కులేని వారిని,అనాధలను,ఆదరించి అక్కున చేర్చుకుంటారని, ఎందరో పేదలకు, వృద్ధులకు, పేద విద్యార్థులకు వివిధ సేవలందిస్తారని అన్నారు. ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు ,ప్రభుత్వాలతో పాటు,ఆర్.సి.ఎం సంస్థ బాధితుల పట్ల బాధ్యతాయుత మైన పాత్ర పోషిస్తుందని హరికృష్ణ అన్నారు.

స్పందన అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాలి

– ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు

భీమవరం,మేజర్‌న్యూస్ : జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక '–స్పందన' కార్యక్రమంలో జిల్లా నలుమూలల ప్రజల నుంచి వచ్చిన వినతులను భీమవరం ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీలను అర్జీదారులకు చక్కని పరిష్కారం చూపాలన్నారు. దీని వల్ల అర్జీదారులు సంతృప్తిని పొందుతారన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారుల నుండి 177 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు,గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆర్. విక్టర్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా,వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ అప్పిలేటు సభ్యులు మేళం దుర్గాప్రసాదు,తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్‌గా కక్కిరాల రాము నియామకం

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ జగదాంబ అమ్మవారి ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా కక్కిరాల రాము నియమించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్ కక్కిరాల రాము మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ఈఏడాది మార్చి–16వ తేదీన నుంచి ప్రారంభమ వుతున్నాయని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ సమావేశం ఆలయంలోని హాల్ నందు నిర్వహించారు. ఉత్సవాలకు అందరు సహకరించాలని కోరారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బాలరాజుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు, కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

21వ తేదీన పేరడీ పాటల విందు

ఏలూరు,మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21వ తేదీ బుధవారం కార్యక్రమం జరుగు తుంది. గరికపాటి ఆర్ట్స్ థియేటర్,సాహిత్యమండలి నిర్వహణలో ఏలూరు సాహిత్యమండలి పుల్లాభొట్ల శ్రీరామమూర్తి ప్రాంగణంలో సభాధ్యక్షులుగరికపాటి కాళిదాసు,గరికపాటి ఆర్ట్స్ థియేటర్ అధినేత ముఖ్యఅతిది ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి చైర్ పర్సన్ పిల్లంగొళ్ళ శ్రీలక్ష్మి,మైలవరపు గురుశర్మ, గురు ఇంజనీర్స్.పర్యవేక్షణ సాహిత్య మండలి ప్రధానకార్యదర్శి పుల్లాభొట్ల పురుషోత్తం.పేరడీ పాటలతో నవ్వుల విందు ఉంటుందని తెలిపారు.

ఫిష్ ఆంధ్ర యూనిట్‌లను అభివృద్ధి చేయాలి

– జడ్‌పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం,మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర యూనిట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు)అన్నారు. సోమవారం గణపవరం మండలం కేశవరం గ్రామంలో లబ్ధిదారులు ముదుండి ప్రియాంక (రమేష్ రాజు) సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర సూపర్ లైవ్ యూనిట్‌ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ,ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించారు. 20 లక్షల రూపాయల వ్యయంతో,40 శాతం ప్రభుత్వ సబ్సిడీ 30 శాతం పిఎంఎఫ్ఎం ఈ సబ్సిడీ ఈ యూనిట్ నెలకొల్పరు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్.వి.ఎస్.ప్రసాద్,రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్ పర్సన్ శెట్టి అనంత లక్ష్మి,ఎం.పి.పి. దండువెం కటరామరాజు(అర్థవరం రాము),జడ్పిటిసి సభ్యులు దేవవరపు సోమలక్ష్మి ,గ్రామ సర్పంచ్ మిడతాని కామేశ్వరి నాగేశ్వరరావు,ఉప సర్పంచ్ దండు వెంకట సత్యనారాయణ రాజు,గ్రామ ఎం.పి.టి.సి సభ్యురాలు వేగేశ్న విజయ్ దుర్గేష్ నందిని,కేశవరం సొసైటి అధ్యక్షులు దండు రామకృష్ణంరాజు,వైసిపి కన్వీనర్ దండు రాము, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఎన్.శివరామకృష్ణ, మత్స్య సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విధ్వంసక పాలన :టిడిపి నేత బడేటి

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో జగన్ విధ్వం సకరమైన పాలన సాగిస్తు న్నారని టిడిపి ఏలూరు నియోజక వర్గ టిడిపి ఇం చార్జి బడేటి రాధాకృ ష్ణయ్య(చంటి) విమర్శించారు.సోమవారం స్థానిక బడేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బడేటి వైసిపి పాలన పై తీవ్ర విమర్శలు చేసారు.అనంతపురంలో జరిగిన సిద్ధం సభలో సిఎం జగన్మోహన్ రెడ్డి టిడిపి జనసేన పార్టీ గుర్తులపై చేసిన విమర్శలను బడేటి తిప్పి కొట్టారు.సైకిల్ తొక్కితే ఆరోగ్యం వస్తుందని, గ్లాస్‌లో టీ తాగితే జోష్ వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్యాన్ రెక్కలు విరిగిపోతే పక్కన పడేస్తారని సిఎం జగన్మోహన్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని బడేటి చంటి గుర్తు చేశారు. రాష్ట్రంలో జరిగిన సిద్ధం సభకు వచ్చిన జనం పారిపోతుంటే ఆ దృశ్యాలను చిత్రీకరిస్తున్న జర్నలిస్ట్ పై వైసిపి మూకలు మూకుమ్మడి దాడి చేయడం దుర్మార్గమన్నారు.

సాయి హెల్పింగ్ హ్యాండ్ సేవలు అభినందనీయం

భీమడోలు,మేజర్ న్యూస్ : విద్యను 'కొన'లేని పేద విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థ సాయి హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఏలూరుతో పాటు దాని పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు భాగస్వామ్యంతో ,విరాళాలతో పనిచేసే సాయి హెల్పింగ్ హాండ్స్ సంస్థ ను 15 నెలల క్రితం ఏలూరు కేంద్రంగా ఏర్పాటు చేశారు. దీనిలో ఒక సభ్యునిగా భీమడోలు మండలం పూళ్ళ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మోహన్ ఒకరిగా ఉన్నారు. ప్రతి నెల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక పేద విద్యార్థిని గుర్తించి వారు నిరంతరంగా విద్యాభ్యాసాన్ని కొనసాగిం చేందుకు ,కనీస అవసరాల కోసం వారు ఇతర కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా చూసేందుకు, ఇతర సదుపాయాలు కల్పించేందుకు సంస్థవారు ముందుకు వస్తున్నారు. ఇదే క్రమంలో పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో నివాసం ఉంటున్న ఒరిస్సా కు చెందిన వలస కార్మిక కుటుంబ సభ్యుడు, పేద విద్యార్థి సాహూ సంతోష్ ను ఆదుకునేందుకు సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని సంస్థ. సభ్యులు విద్యార్థి ఇంటి వద్ద నిర్వహించారు. సాహూ సంతోష్ తండ్రి చనిపోవడంతో తల్లికూలిపనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. కుటుంబ సభ్యులుగా ఉన్న సాహు సంతోష్ దివ్యాంగుడు కావడంతో పని చేసే పరిస్థితి లేదు. ఏదైనా ఏదో విధంగా తన కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో విద్యను వనరుగా మార్చుకునే ప్రయత్నాన్ని చేస్తున్నారు. అతను ప్రస్తుతం ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ఆనర్స్(హిస్టరీ)–మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రభుత్వపరంగా విడుదల కావలసిన ఫీజు రియంబర్స్మెంట్ సొమ్ములు విడుదల కాకపోవడంతో ఫీజు చెల్లించేంతవరకు హాల్ టికెట్ ఇచ్చేఅవకాశం లేదని కళాశాల యాజమాన్యం స్పష్టం చేసింది. దీనితో ఏదో విధంగా డిగ్రీ పూర్తి చేయాలన్న తపనతో సాహు ఫీజు డబ్బులు కోసం సంతోష్ దాతలు చుట్టూ తన పరిస్థితి వివరిస్తూ తిరగసాగడు. ఆ నోట ఆ నోట విషయాన్ని తెలుసుకున్న సాయి హెల్పింగ్ అండ్ సభ్యులు సంతోష్

ఇంటికి చేరుకొని పరిస్థితిని గమనించారు. ఫీజు ఎంబురేజ్మెంట్స్ కాని కారణంగా చదువు మానివేసే పరిస్థితిలో ఉన్న సంతోష్ పేరున సుమారు 5000 రూపాయల పరీక్ష ఫీజును చెల్లించారు. అతని పోషణ నిమిత్తం 7000 రూపాయల నగదు అందజేశారు. దీనికి అదనంగా గతంలో వికలాంగుల కోటాలో మంజూరైన ట్రై సైకిల్ పాడైన కారణంగా అతను కళాశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నట్టు గుర్తించారు. స్పందన కార్యక్రమంలో మరొకటి ట్రై సైకిల్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ నిబంధనల . కారణంగా అధికారులు ట్రై సైకిల్ ను ఇచ్చేఅవకాశం లేదని తెలిపారు. దీనిపై కూడా స్పందించిన సాయి హెల్పింగ్ అండ్ సభ్యులు సుమారు 12 వేల రూపాయల వ్యయంతో ట్రై సైకిల్ బాగు చేసి అందజేసేందుకు చర్యలు చేపట్టారు. సంతోష్ కుటుంబ సభ్యుల పోషణ కోసం ఒక నెల రోజులు పాటు సరిపడా రేషన్ నిత్యవసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో సాయి హెల్పింగ్ హాండ్ సభ్యులు టి శ్రీనివాస్, ఇ. శ్రీనివాస్ డివిఎస్–ఎస్ ప్రకాష్ మోహన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థద్వారా అందిస్తున్న సహాయ సహకారాల్లో ఇతర ఉపాధ్యాయ సభ్యులు సైతం తమ వంతు సహకారాన్ని అందజేస్తున్నారన్నారు సంస్థ స్థాపన జరిగినప్పటి నుంచే ఇప్పటివరకు కనీసం నెల ఒక్కింటికి పదివేల రూపాయలు తగ్గకుండా చదువుపై ఆసక్తిగల పేద విద్యార్థులు చదువు కొనసాగించేందుకు అందజేస్తున్నామని వివరించారు.

అభివృద్ధి ఎవరిదో.... విధ్వంసం ఎవరిదో చర్చించేందుకు మేము సిద్ధం

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సిద్ధం అనే పేరుతో జగన్ ప్రభుత్వం ప్రజాధనాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తుందో ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. బూటకపు ప్రసంగాలు కాదు, దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ గారు సిద్ధమా? అని అన్నారు. ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం? చర్చకు వచ్చేందుకు ఈ వైసీపీ నాయకులకు దమ్ముందా అని సవాలు విసిరారు. జగన్ సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడు. ఓటమి భయంతో బదిలీలు, రూ.10 ఇచ్చి రూ.100 దోచుకొవడం, వంటి చర్యలు జగన్ చేసిన దుర్మార్గాలకు నిదర్శనం అంటూ అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. సామాజిక ద్రోహం చేసిన జగన్, సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్కు లేదని అన్నారు. రాప్తాడు సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారు అని ప్రశ్నించారు. మ్యానిఫెస్టోలో మద్య నిషేధం అని చెప్పి, తరువాత దాన్ని మద్య నియంత్రణ అని మార్చి రూ.1.50లక్షల కోట్ల మద్యం అమ్మిన జగన్ విశ్వసనీయత గురించి చెపితే జనం నమ్మాలా అని ప్రశ్నిచారు. నిన్నటి వరకు పరదాల్లో తిరిగిన జగన్, 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచిన జగన్, పేదల గురించి ఎన్నికల సమయంలో మాయ మాటలు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో గొర్రెల శ్రీధర్, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న,ముప్పిడి రమేష్, %ఎ%. బాజీ, ఏరుబండి సతీష్, పసలపూడి రాంబాబు, పాలూరి బాలకృష్ణ, గంధం గిరి, తెలగాని రామకృష్ణ, జయప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్ హనుమాన్ కాలనీలో శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ ముఖ్య అతిథిగాహాజరయ్యారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో ఉపాధ్యాయుల బిజెపి నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు అధ్యక్షులు జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ శివాజీ 1630 ఫిబ్రవరి 19 వైశాఖ శుక్ల పక్షం నాడు పుణె జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించారు. శివాజీకి బాల్యంలో మాతృభూమిపై, ప్రజలపైన ప్రేమ కలిగే విధంగా తల్లి విద్యాబుద్ధులు నేర్పింది. భారత, రామాయణ గాథలు చెప్పి వీరత్వం చిగురింప చేసింది. వీరు మహారాష్ట్రలో వ్యవసాయం చేసుకునే భోస్లే కులానికి చెందినవారు. శివాజీ తల్లి జిజియాబాయి దేవగిరి మరాఠా యాదవ రాజుల వంశానికి చెందిన ఆడ పడుచు. శివాజీ మహారాజ్ తల్లి , గురువుల శిక్షణలతో పటిష్ఠమైన సైన్యంతోపాటు నిఘా వ్యవస్థను ఏర్పరచుకొని, ఆధునిక యుద్ధ తంత్రాలను ఉపయోగించి గెరిల్లా యుద్ధాన్ని తొలిసారిగా ప్రపంచానికి పరిచయం చేసిన యోధుడు శివాజీ అని అన్నారు, శివాజీకి మహిళల పట్ల అపారమైన గౌరవం. ఇతర రాజ్యాలపై దండెత్తినప్పుడు స్త్రీలపై ఎలాంటి దాడులకు అనుమతించే వారు కాదు. వారిని తన ఆడబిడ్డల లాగే చూసుకునేవారు

అని అన్నారు,. శివాజీ ఉక్కు కవచాన్ని వేసుకుని, చేతికి పులిగోర్లు ధరించి సమావేశానికి వెళ్లారు. అక్కడ శివాజీ, అఫ్జల్ ఖాన్ అంగరక్షకులతో మాత్రమే హాలులోకి వెళ్లారు. అఫ్జల్‌ఖాన్ కత్తితో పొడించేందుకు ప్రయత్నించగా, శివాజీ తన పులిగోర్లతో అతడిని హతమార్చారు. దీంతో శివాజీ మరాఠా యోధుడిగా పేరుతెచ్చుకున్నా రు, మొఘల్ పాలకుడు ఔరంగజేబుకు సైతం శివాజీ అంటే భయం పుట్టింది, చత్రపతి శివాజీ మహారాజ్ 27 ఏండ్లపాటు యుద్ధాలలో గడిపి సువిశాలమరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారు అని కొనియాడుతూ విద్యార్థులకు శివాజీ మహారాజ్ యొక్క వీరగాథలతో చరిత్ర నుండి తెలుసుకోవలసిన విషయాలను స్ఫూర్తినిచ్చేలాగా వివరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కొల్లికొండ ప్రసాద్, పెచ్చెట్టి శేఖర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతృప్తికరమైన రీతిలో అర్జీలు పరిష్కరించాలి

– జగనన్నకు చెబుదాం – స్పందనలో 210అర్జీలు స్వీకరణ

ఏలూరు,మేజర్‌న్యూస్ : జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులను ప్రజలకు సంతృప్తికలిగే రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు,ఆర్డివో ఎన్ఎస్ కె.ఖాజావరి, వ్యవసాయశాఖ జెడి రామకృష్ణ లతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 210 అర్జీలువచ్చాయని తెలిపారు. ప్రజల నుండి అందే విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పరిష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా ధరఖాస్తులు రీఓపెన్ అవతున్నాయన్నారు. స్పందన ధరఖాస్తులు రీ ఓపెన్ కాని రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ కుండా అధికారులు, సిబ్బంది అర్జీదారులకు నాణ్యతగల పరిష్కార ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో జరిగిన అల్లర్లలో ఒకరి పరిస్థితి విషమం

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: మండలంలోని పి.అంకంపాలం పరిధిలో గిరిజన, గిరిజనేతరుల మధ్య జరిగిన భూ వివాదంలో ఒక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులు ఆకుల సత్యనారాయణ ఆకుల రమేష్ మరికొందరు పాత్రికేయులతో మాట్లాడుతూ రామకృష్ణ పురం పరిధిలో తమ పూర్వీకుల నుంచి అన్ని హక్కులతో కలిగిన వ్యవసాయ భూమి ఉంది ఆ భూమిలో తమ కుటుంబాలకు చెందిన వారు తల అరెకరం వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఇటీవల మాభూమికి దగ్గరగా ఉన్న రామకృష్ణ పురం గిరిజనులు తమ భూమిని విక్రయించాలని ఒత్తిడి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. అయితే తాము ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని పలుమార్లు గిరిజనులకు మొరపెట్టుకున్నట్లు వెల్లడించారు. ఇటీవల సదరు భూములు గిరిజనులు నివాసం ఏర్పాటు చేసుకునేందుకు పాకలు వేయడంతో సోమవారం తమ కుటుంబ సభ్యులంతా పాకలు తొలగించడం చేపట్టామని అయితే విషయం తెలుసుకున్న ఓ పార్టీకి చెందిన గిరిజన నాయకుడు తన అనుచరులతో తమ దగ్గరికి వచ్చి నోటికి వచ్చినట్లు తిట్టి తన సోదరుడైన ఆకుల దుర్గారావును మెడ విరిచి మర్మంగాలపైన పొడిచి హత్య చెయ్యబోయారని తాము చూసి అడ్డుకుని వెంటనే వారిని తన సోదరుడిని ట్రాక్టర్లో వేసుకొని జీలుగుమిల్లి ఆసుపత్రికి తరలించినట్లు ఆవేదన వ్యక్తం చేస్తూ వెల్లడించారు. అంతేకాకుండా తన సోదరుడు కుమారుడు ఆకుల రమేష్ ను మా ఆడవారిని మహిళలు చూడకుండా కొట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తమకు, తమ భూములకు గిరిజనుల నుండి రక్షణ కల్పించాలని తమపై దౌర్జన్యం చేసిన గిరిజనులపై కేసు నమోదు చేసి శిక్షించాలని వారు వేడుకున్నారు.

కిడ్నీ బాధిత బాలునికి రూ.24వేల సహాయం

నరసాపురం, మేజర్ న్యూస్: మండలంలోని సీతారామపురం స్వర్ణాంధ్ర కళాశాల విద్యార్థులచే నెలకొల్పబడిన న్యూ కలర్స్ స్టూడెంట్ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం చేసారు. తూర్పు గోదావరి జిల్లా పొన్నమండకు చెందిన రామయోచన అనే పదమూడేళ్ల బాలునికి కిడ్నీ పనితీరు మందగించడం వలన బాలునికి వైద్యానికి రూ.24వేల అందించారు. న్యూ కలర్స్ స్టూడెంట్ గ్రూప్ వారు కళాశాల చైర్